

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కడ్తాల్, అక్టోబర్ 27: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పల్లెచెల్కతండాకు చెందిన విస్లావత్ అచ్చి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రమేశ్‌నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బాధితురాలికి రూ.3 లక్షల ఎల్‌వోసీ చెక్కు మంజూరు చేయించారు. ఆదివారం ఉదయం బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్‌వోసీని అందజేశారు. వీరి వెంట కృష్ణకాంత్‌నాయక్, వెంకటేశ్ ఉన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్‌లో జూనియర్ కళాశాల నిర్మాణ పనులు ప్రారంభం**

షాద్‌నగర్, అక్టోబర్27: షాద్‌నగర్ పట్టణంలో దాతల సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని కార్పొరేట్ స్థాయిలో నిర్మించేందుకు కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కళాశాల నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రస్తుత కళాశాల శిథిలావస్థకు చేరిందని, విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులు లేవని అన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఎలాంటి వసతులు ఉంటాయో నూతనంగా నిర్మించే కళాశాలలో కూడా అంతకు మించిన వసతులతో భవన నిర్మాణం ఉంటుందని వివరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నామని, నిర్మాణానికి సుమారుగా రూ. 10 కోట్ల వరకు నిధులు అవసరమయ్యే అవకాశం ఉందని చెప్పారు. విద్యార్థుల అవసరాల దృష్ట్యా దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిర్ణీత గడువులో పనులను పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, మాజీ ఎంపీపీ ఖాజాఇద్రీస్, తిరుపతిరెడ్డి, బాల్‌రాజుగౌడ్, సర్వర్‌పాషా, రవికుమార్‌గుప్తా, శేఖర్ పాల్గొన్నారు.



కళాశాల భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఎల్లమ్మతండాలో ఎల్ ఈడీ దీపాలు ఏర్పాటు



ఎల్ ఈడీ లైట్లను చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంచాల, అక్టోబర్ 27: మంచాల మండలం ఎల్లమ్మతండా గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిధుల నుంచి మంజూరైన 28 ఎల్‌ఈడీ లైట్లను ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ప్రధాన రోడ్ల వెంట ఉన్న స్తంభాలకు ఎల్‌ఈడీ దీపాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పద్మానాయక్ మాట్లాడుతూ ఎల్లమ్మతండా గ్రామంలోని అవసరమున్న చోట ఈ దీపాలను ఏర్పాటు చేయడం కోసం ఎంపీ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్‌నాయక్, బాలూనాయక్, మల్లేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

## పాషా, నరహరికి ఘన నివాళి



పాషా, నరహరి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకుడు యాదయ్య

మంచాల, అక్టోబర్ 27: పేదల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన ఘనత కామ్రేడ్ పాషా, నరహరికే దక్కిందని సీపీఎం జిల్లా నాయకుడు పగడాల యాదయ్య అన్నారు. శనివారం రాత్రి మంచాల మండలం జాపాల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో పాషా, నరహరి వర్ధంతి సందర్భంగా గ్రామంలో కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పాషా, నరహరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి పాపిరెడ్డి, కార్యదర్శులు జంగయ్య, జంగయ్య, వినోద్‌కుమార్, సత్యం పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం నూతన కమిటీ ఎన్నిక

షాద్‌నగర్, అక్టోబర్27: కేశంపేట మండల పద్మశాలి సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన అధ్యక్షుడిగా కోట చందు, ఉపాధ్యక్షులుగా గంజి సుధాకర్, గంజి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిలుగా హరికృష్ణ, శ్రీనివాసులు, కోశాధికారిగా రాజులను ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు చంద్రయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, భాస్కర్, వెంకటేశ్, రాఘవేందర్, సాయికుమార్, అంజయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగుల్లో అసంతృప్తి

కడ్తాల్, అక్టోబర్ 27: ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన ఐదు డీఏలకుగానూ కేవలం ఒక్క డీఏనే ఇవ్వాలని, రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం పట్ల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు జంగయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఐదు కరువు భత్యాలకు ఒక్క వాయిదాను మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించడం విచారకరమని తెలిపారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లోనే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు ఆయన గుర్తు చేశారు. ఇప్పటి వరకు మొత్తం ఐదు డీఏలు బకాయి పడటంతో ఉద్యోగుల్లో ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు.
వినిమయ సూచీకి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరు నెలలకోసారి ఉద్యోగులకు డీఏలను ప్రకటించడం ఆనవాయితీగా వస్తుందని, వాటిని సరిగ్గా ఇవ్వకుండా... పండుగల సమయంలో కానుకగా ఇస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ జేఏసీతో జరిపిన చర్చల అనంతరం కనీసం రెండు డీఏలు వస్తాయని ఉద్యోగులు భావించి, మంత్రి వర్గ నిర్ణయం కోసం గంపెడాశతో ఎదురు చూస్తుందన్నారు. ప్రభుత్వం కేవలం ఒక్క డీఏని మాత్రమే ప్రకటించడాన్ని ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన డీఏలకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అడ్డు వస్తుందా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం డీఏల విడుదలపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని ఆయన కోరారు.

# హామీలను వెంటనే నెరవేర్చాలి



తుర్కయాంజాల్, అక్టోబర్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందాళ బలదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కందాళ బలదేవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలు, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉద్యకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మరో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. దీపావళి కానుక ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్‌గౌడ్, దక్షిణ తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్యామల, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జంగయ్యగౌడ్, ఉద్యమకారులు రమేశ్, వీరస్వామిగౌడ్, టీఎన్ దాస్ పాల్గొన్నారు.

# మాలల ఆత్మగౌరవ సభకు తరలివెళ్లిన నాయకులు



షాబాద్ మండలం నుంచి ఆత్మగౌరవ సభకు తరలివెళ్తున్న మాల సంక్షేమ సంఘం నాయకులు



ఆమనగల్లు మండల కేంద్రం నుంచి వెళ్తున్న మాల మహానాడు నాయకులు

షాబాద్, అక్టోబర్ 27: నాగర్‌కర్నూల్‌లో ఆదివారం నిర్వహించిన మాలల ఆత్మగౌరవ సభకు షాబాద్ మండలం నుంచి మాల సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, షాబాద్ మాజీ ఎంపీటీసీ అశోక్, నాయకులు బాల్‌రాజ్, చంద్రశేఖర్, వేణుగోపాల్, మల్లేశ్, కృష్ణ, ప్రవీణ్, రాఘవేందర్, మహేశ్, శేఖర్ పాల్గొన్నారు.

**మాల మహానాడు ఆధ్వర్యంలో..**

ఆమనగల్లు : నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన మాలల ఆత్మ గౌరవ సభకు మాల మహానాడు ఆధ్వర్యంలో మండల నాయకులు తరలివెళ్లారు. అంతకు ముందే మండల పరిషత్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, చంద్రయ్య, నర్సింహ, చెన్నకేశవులు, మల్లేశ్, శేఖర్, రవి, మల్లేశ్, పరమేశ్, భరత్, మల్లేశ్, సురేశ్, ప్రశాంత్, చెన్నకేశవులు, రాఘవేందర్, శివ ఉన్నారు.

# పనులు నాణ్యతగా చేపట్టాలి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 27: మున్సిపాలిటీలో ప్రాధాన్యాల ప్రకారం ప్రగతి పనులు చేపడుతున్నట్టు చైర్‌పర్సన్ జయశ్రీ అన్నారు. మున్సిపాలిటీ పరిధి 21వ వార్డు కుంట్లూరులో రూ.కోటి నిధులతో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ అవుట్ లేన్ తదితర పనులకు ఆదివారం స్థానిక కౌన్సిలర్ ఓరుగంటి సుజాతా కిషన్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. హనుమాన్‌నగర్, వీకర్‌సెక్షన్ కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో చేపడుతున్న పనులను సకాలంలో పూర్తిచేయాలని, నాణ్యతగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి కొండల్, శ్రీరాములు, హరిశంకర్, సయ్యద్ పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ జయశ్రీ, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, కౌన్సిలర్ సుజాత తదితరులు

## ప్రజల సౌకర్యార్థం ఫంక్షన్ హాల్ నిర్మాణం

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 27 : గ్రామ ప్రజల సౌకర్యార్థం, కీర్తిశేషులు తమ అత్త, మామ మల్గారి లక్ష్మీభాగ్యమ్మ మల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి పేర్ల మీదుగా సొంత నిధులు రూ.35 లక్షల వ్యయంతో ఫంక్షన్ హాల్‌ను నిర్మించినట్లు చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డి తెలిపారు. చేవెళ్ల మండల పరిధి రామన్నగూడలో నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించి మాట్లాడారు. రామన్నగూడ గ్రామంతో పాటు దామరగిద్ద ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ ఫంక్షన్ హాల్‌ను ఉచితంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, యువ నాయకుడు మల్గారి వైభవ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్‌ఎస్ యువ నాయకుడు దయాకర్, నాయకులు శివానందం, ప్రభాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, వెంకటేశ్, జంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, శర్వలింగం, వెంకట్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, అశోక్, మాజీ ఎంపీపీ విజయభాస్కరెడ్డి పాల్గొన్నారు.



మాజీ ఎంపీపీ విజయలక్ష్మీరమణారెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తదితరులు



బోయిన్‌గుట్ట తండాలో బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

## బీటీ రోడ్డు పనులకు భూమి పూజ

కడ్తాల్, అక్టోబర్ 27: మండల పరిధిలోని బోయిన్‌గుట్ట తండా నుంచి ముద్విన్ గ్రామం వరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో, ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులు రూ.2 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. బీటీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు నాయకులు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్, మాజీ సర్పంచ్‌లు నర్సింహగౌడ్, లక్ష్మయ్య, నాయకులు భీష్మాచారి, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆలోచనలు ప్రతిబింబించాలి




పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 27: మహాత్మాగాంధీ ఆలోచనలు ప్రతిబింబించేలా అతిపెద్ద విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించడంపై గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి, ఇతర ప్రతినిధులు సంతోషం వ్యక్తంచేశారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని గాంధేయన్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో జరిగిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సుస్థిర విద్య, వైద్యం, సేంద్రియ వ్యవసాయం, ఇంధన వనరులు, గ్రామీణ పరిశ్రమలు, అహింసపై గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు విద్యాసంస్థలు, అన్ని రంగాల్లో ప్రజలకు అర్థమయ్యేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. అతిపెద్ద గాంధీ విగ్రహం ఏర్పాటుపై సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాద తీర్మానం పేరుతో మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేయాలని జిల్లా కమిటీలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు, ప్రతినిధులు గిరిధర్, మదన్మోహన్, సంజయ్‌రెడ్డి, రాంబాబు, పావని, మదన్, చైతన్యారెడ్డి, రామకృష్ణారెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

షాద్‌నగర్, అక్టోబర్27: షాద్‌నగర్ పట్టణంలోని క్రిష్టియన్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్. నటరాజన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎముకలు, బీపీ, షుగర్, దంతాలు, ఇతర ఆరోగ్య సమస్యలపై వైద్య సేవలు అందించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాలను

## విజయవంతం చేయాలి

చేవెళ్లటౌన్, అక్టోబర్ 27: ఈ నెల 31వ తేదీన నిర్వహించే ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 31వ తేదీన నిర్వహించే ఏఐటీయూసీ ఆవిర్భ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. 1920 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శివయ్య, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మంజుల ఉన్నారు.

## ఇర్విన్‌ను మండలం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ రవి

మాడ్గుల, అక్టోబర్27: ఇర్విన్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మాజీ జడ్పీటీసీ పగడాల రవి అన్నారు. ఆదివారం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గ్రామ అఖిల పక్షం నాయకులు కలిసి మండల ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం మండలం ఏర్పాటుకు ఉత్తర్వులు జారీచేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ మండల కేంద్రంపై ఎలాంటి చర్చలు జరపకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇర్విన్ గ్రామాన్ని మండలం చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి చొరవ చూపి ఇర్విన్‌ను మండలం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ సర్పంచ్ హనుమాన్‌నాయక్, శంకర్, శ్రీను, భూపేశ్‌చారి, యాదయ్య, దళపతిగౌడ్, వెంకటయ్యగౌడ్, వెంకటేశ్, యువకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గ్యార్మీ షరీఫ్

ఆమనగల్లు, అక్టోబర్ 27: ఆమనగల్లు పట్టణంలో పీర్ల మసీద్ కాలనీలో మహబూబా సుభాని దర్గా వద్ద ఆదివారం గ్యార్మీ షరీఫ్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. అంజుమనే గులాబీ ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ సుభానీ దర్గా వద్ద నుంచి పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దర్గాలో జెండాను ప్రతిష్ఠించి మత గురువు మౌలానా వాహేద్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జామియా మసీద్ అధ్యక్షుడు మహ్మద్ మాసుమ్, రజాక్, ఖాదర్, అజీమ్, కలీం, ఇమ్రాన్, కమిటీ సభ్యులు అక్రమ్, అక్సర్, బాబా, హజర్, అబ్బాస్, ఆరీఫ్, అమీర్ పాషా, అసద్, అంజద్, సోహెబ్, గౌస్, రవూఫ్, గౌస్, బాషా, ముదసిర్, ముజామిల్, ఆబేద్, ముబాషీర్ పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో చదువాలి

కడ్తాల్, అక్టోబర్ 27: క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఏదైనా సాధించవచ్చని చందు చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని గడ్డమీదితండా పంచాయతీలోని ఆర్లకుంట తండాకు చెందిన బానావత్ మంజుల ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా ఆమెను ట్రస్ట్ తరఫున భీమ్‌లాల్ సన్మానించి, రూ.3వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. అనంతరం మంజుల తల్లిదండ్రులు విష్ణు, శారదలను సన్మానించారు. కార్యక్రమంలో కిషన్, చక్రి, దశరథం, శ్రీను, శ్రీరామ్, రమేశ్, అభిరామ్, పాండు పాల్గొన్నారు.



మంజులను సన్మానిస్తున్న తండావాసులు

## ఘన సన్మానం



తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడిగా నియమితులైన చారగొండ వెంకటేశ్‌ను, ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కడ్తాల్ మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. వీరి వెంట హీరాసింగ్, కిషన్‌నాయక్, తులసీరాంనాయక్, రమేశ్‌నాయక్, నర్సింహాగౌడ్ ఉన్నారు.

- కడ్తాల్, అక్టోబర్ 27

## గొర్రెల మందపై వీధి కుక్కల దాడి.. 12 మృతి

మొయినాబాద్, అక్టోబర్ 27 : గొర్రెల మందపై మూకుమ్మడిగా వీధి కుక్కలు దాడి చేయడంతో 12 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన మొయినాబాద్ మండల పరిధిలోని అప్పోజిగూడ గ్రామంలో శనివారం అర్ధరాత్రి జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొల్లగూడెం పెంటయ్య రోజు మాదిరిగానే గ్రామానికి సమీపంలో ఉన్న గొర్రెల కొట్టానికి తీసుకొచ్చాడు. పెంటయ్య నిద్రిస్తున్న సమయంలో మూకుమ్మడిగా 15 వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేసి చంపేశాయి. పెంటయ్య నిద్ర నుంచి మేల్కొని కుక్కలను తరిమికొట్టే ప్రయత్నం చేయగా, అతడిపై కూడా కుక్కలు దాడికి దిగాయి.. దీంతో భయాందోళనకు గురై అక్కడి నుంచి దూరంగా పారిపోయాడు. మృతి చెందిన గొర్రెలు సుమారుగా రూ.1.10 లక్షల వరకు ఉండొచ్చని యజమాని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వీధి కుక్కలను నివారించడానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



దాడిలో మృతి చెందిన గొర్రెల వద్ద రోదిస్తున్న యజమాని

## అపూర్వం ఆత్మీయ సమ్మేళనం

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 27 : ఆనందం, ఉద్వేగం, ఆప్యాయ పలకరింపులు, చిన్ననాటి జ్ఞాపకాలు, చిలిపి ముచ్చట్లు, ఫోన్లలో సెల్ఫీలు అక్కడంతా ఉద్విగ్న వాతావరణం నెలకొన్నది. ఆదివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ట్యాగ్ గ్రీన్ ఫీల్డ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అపూర్వ సమ్మేళనం ఇందుకు వేదికైంది. జన్వాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా ఒక చోటకు చేరారు. 21 ఏండ్ల తర్వాత కలిసిన మిత్రులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసి సందడి చేశారు. నాడు పాఠశాలలో చేసిన ఘటనలు, అల్లరి, గురువుల బెత్తంతో తిన్న దెబ్బలు ఇలా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పుడు పాఠ్యాంశాలు బోధించిన ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఉన్నతస్థాయిలో ఉండడంతో గురువులు ఆనందపడ్డారు.



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

## మైసమ్మతల్లి ఆలయంలో పూజలు

మైసిగండి గ్రామంలో కొలువుదీరిన మైసమ్మతల్లిని ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పలువురు నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మ వారికి ఆయన పూజలు చేశారు. ఆయన వెంట ఆలయ ఈవో స్నేహలత, ఆలయ సిబ్బంది ఉన్నారు.

- కడ్తాల్, అక్టోబర్ 27

